ప్రజాశక్తి

సోమవారం 27 నవంబర్ 2023 | 5 | అనంతపురం

కార్పొరేషన్‌లో కోల్డ్‌వార్..!

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో పాలకవర్గం నేత, కమిషనర్‌కు నడుమ దూరం అంతకంతకూ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. మేయర్ నిర్ణయాలను సైతం కమిషనర్ ఖాతర్ చేయడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని రోజులుగా అటు మేయర్, ఇటు కమిషనర్ మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. ఇటీవల వీరిద్దరి మధ్య చోటు చేసుకుంటున్న వరుస ఘటనలు వారిమధ్య కోల్డ్‌వార్‌కు అద్దం పడుతున్నాయి. సాధారణంగా వివాదాలకు దూరంగా ఉండే మేయర్ మహమ్మద్ వసీం పాలనా వ్యవహారాల్లో అధికారులకు విపరీతమైన స్వేచ్ఛ ఇస్తుంటారు. స్వేచ్ఛగా పరిపాలన సాగేలా చూడాలనే ఆయన భావనను కొందరు అధికారులు మరోరకంగా తీసుకుంటున్నారు. కార్పొరేషన్‌లో ప్రతి చిన్న విషయం తనకు చెప్పే జరగాలని కమిషనర్ ఒంటెద్దు పోకడకు పోతోందనే అభిప్రాయాలను పాలకవర్గం సభ్యులు బాహాటంగానే విన్పిస్తున్నారు.

- కమిషనర్ వర్సెస్ మేయర్
- పాలకవర్గం నిర్ణయాలను బేఖాతర్ చేస్తున్న ఉన్నతాధికారి
- మేయర్ సూచనలు సైతం పరిగణలోకి తీసుకోని వైనం
- మాటమాత్రమైన చెప్పకుండా అధికారి నిర్ణయాలు
- అసహనం వ్యక్తం చేస్తున్న పాలకవర్గం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

గత నెలలో కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి అతిథి గహంలో సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. అక్కడ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను ఎలా చేయాలన్న దానిపై ప్రణాళిక చేసుకున్నారు. సమావేశం అనంతరం ఈ పనుల ప్రణాళిక కాగితం బుట్టదాఖలైనట్లు సమాచారం. స్వయంగా ఎమ్మెల్యే, మేయర్ పాల్గొన్న సమావేశంలో తీసుకున్న నిర్ణయాలే అమలుకు నోచుకోకపోవడంతో కౌన్సిలర్లు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ల్యాప్‌ట్యాప్ రాదు.. సినిమాకు అనుమతి లేదు..!

కార్పొరేషన్‌లో ఒక అధికారికి ఐదు నెలల్లోనే రెండు ల్యాప్‌ట్యాప్‌లను కౌన్సిల్ ముందస్తు అనుమతి లేకుండానే ఇచ్చేశారు. ఇదే సమయంలో మేయర్‌కు సంబంధించి ల్యాప్‌ట్యాప్ తెప్పించాలన్న ఫైల్ గత 45 రోజులుగా కమిషనర్ లాగిన్‌లోనే ఆగిపోయింది. మేయర్‌కే ఇలాంటి పరిస్థితి ఎదురవడం విస్మయానికి గురి చేస్తోంది. నగరంలో ఇటీవల ఓ సినిమా చిత్రీకరణ జరుపుకుంది. రెండు రోజుల క్రితం జెడ్పీ కార్యాలయ ఆవరణలో కొంతమేర చిత్ర యూనిట్ షూటింగ్‌ను నిర్వహించారు. నగరంలో సినిమా చిత్రీకరణ జరుపుకోవడానికి ప్రారంభంలోనే సినిమా యూనిట్ జిల్లా ఎస్పీ నుంచి అనుమతి పొందినట్లు తెలుస్తోంది. జెడ్పీ ఛైర్మన్ గిరిజమ్మను కలిసి కార్యాలయ ఆవరణలో చిత్రీకరణకు అనుమతి కోరగా, ఆమె కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇదే చిత్రబృందం అనంతపురం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో చిత్రీకరణ జరుపుకునేందుకు సినిమా యూనిట్ మేయర్ మహమ్మద్ వసీంను కలిసి అనుమతి కోరారు. ఇందుకు ఆయన అంగీకరిస్తూ అనుమతిని ఇచ్చారు. ఇదేవిషయంపై కార్పొరేషన్ కార్యదర్శి సంఘం శ్రీనివాసులకు ఫోన్ చేసి చెప్పారు. ఈ అంశాన్ని కమిషనర్ ఛాంబర్‌కు కార్యదర్శి సమాచారం పంపారు. దీనిపై కమిషనర్ భాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సినిమా యూనిట్ తనను కలిసి అనుమతి పొందాలి కానీ ఇలా సిఫార్సు చేయించడం ఏమిటిని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సినిమా చిత్రీకరణకు అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. వెంటనే చిత్రయూనిట్ మేయర్‌కు ఫోన్ చేసి కమిషనర్ తెలిపిన విషయాన్ని ఆయనకు వివరించారు. జెడ్పీలో అనుమతి ఇచ్చారు.. కార్పొరేషన్ ఇవ్వకపోడంతో చిత్రయూనిట్ కూడా ఒకింత కార్పొరేషన్ పాలకవర్గంపై అసహనం వ్యక్తం చేశారు.

మేయర్ ఆదేశాలు బుట్టదాఖలు..?

నగరంలోని హౌసింగ్ బోర్డ్ రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో అమ్యూజ్మెంట్‌పార్క్ నిర్వహించే సబ్ కాంట్రాక్టర్ ఆదివారం వేళల్లో టీ, కాఫీ స్నాక్స్ స్టాల్ నిర్వహిస్తున్నారు. దీనిపై స్థానిక కార్పొరేటర్ తనను కలవకుండా అనుమతి పొందకుండా స్టాల్ ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. ఇదే విషయంపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై మేయర్ జోక్యం చేసుకుంటూ వారంలో ఒకరోజు స్టాల్ పెట్టుకుని జీవనం సాగించే వ్యక్తిని ఇబ్బంది పెట్టొద్దని, పార్కులో ఆమ్యూజిమెంట్ పార్క్ నిర్వాహకుడే దానిని నడుపుతున్నందున తొలగించటానికి చర్యలు చేపట్టవద్దని కమిషనర్‌కు సూచించినట్లు తెలిసింది. ఈ అంశంపై కమిషనర్ మేయర్ సూచనలను ఏమాత్రం లెక్కలోకి తీసుకోలేదు. ఇక వీధిలైట్ల స్టాక్ తెప్పించిన తర్వాత అత్యవసర పనులకై థర్డ్‌పర్సెంట్ స్టాక్‌ను రిజర్వులో ఉంచుకోవాలని ఆఫీసు నిర్వహణ అధికారి డిఈఈకి మేయర్ సూచించారు. దీనికి కూడా కమిషనర్ లెక్కలోకి తీసుకోనట్లు తెలుస్తోంది. మేయర్ వీధిలైట్లపై చేసిన సూచనలను డిఈఈ పరిగణలోకి తీసుకోకుండా వచ్చిన స్టాక్ మొత్తం డివిజన్ల వారిగా 10 లైట్ల వంతున కేటాయించేశారు. దీనిపై మేయర్ డిఈఈని ప్రశ్నించగా కమిషనర్ ఆదేశాల మేరకు ఇలా చేసినట్లు తెలిపారు. ఇదే సమయంలో నగరంలోని శ్మశానాల్లో వీధిలైట్లు లేవని సంబంధిత వ్యక్తులు మేయర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ మేయర్ సంబంధిత అధికారులకు తెలిపారు. వీధిలైట్లు లేకపోవడంతో శ్మశానవాటికలకు వీటిని అధికారులు ఇవ్వలేకపోయారు. వచ్చిన స్టాకును అత్యవసర సమయాల కోసం ఉంచుకోకుండా మొత్తం స్టాకును పంపిణీ చేయడం వల్లనే ఈ పరిస్థితి నెలకొంది. కమిషనర్ భాగ్యలక్ష్మి దిగువున నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఛాంబర్‌కు టేబుల్ కుర్చీలతో సహా సర్వం నూతన సామగ్రినే తెప్పించుకున్నారు. పాత ఛాంబర్లోని కుర్చీలను దిగువ ఛాంబర్‌కు తెప్పించుకుని ఉంటే ప్రజాధనం ఆదా అయ్యేది. ఇదేసమయంలో మేయర్ ఛాంబర్‌లో సైతం కొత్త కుర్చీలు వేయించుకోవాలని కమిషనర్ సూచించారు. ఇందుకు మేయర్ ఉన్నవాటితో పని జరుగుతోంది కదా.? అనవసర ఖర్చు ఎందుకంటూ కమిషనర్‌కు తెలిపారు. ఇలా కార్పొరేషన్‌లో ప్రతి విషయంలో ఉన్నతాధికారి ఒంటెద్దు పోకడ నిర్ణయాలు చేస్తూ పాలకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తోందనే భావన కార్పొరేటర్లలో అధికం అవుతోంది. పాలకవర్గం మాటలను ఏమాత్రం ఖాతరు చేయని ఇలాంటి అధికారులతో వేగేది ఎలాగో తెలియక అటు మేయర్, ఇటు కార్పొరేటర్లు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యనేతలు ఈ విషయంపై స్పందించి కార్పొరేషన్ ఉన్నతాధికారి, ఇతర సిబ్బంది పనితీరు మార్చుకునేలా చర్యలు తీసుకోవాలంటూ కార్పొరేటర్ల కోరుతున్నారు.

వికలాంగుల అభ్యున్నతికి చేయూత

ఎడి ఎస్.అబ్దుల్ రసూల్

- అర్హులకు ప్రభుత్వ పథకాల వర్తింపు
- త్వరలో ఉద్యోగాల భర్తీకి చర్యలు
- ఉమ్మడి అనంతపురం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఎడి ఎస్.అబ్దుల్ రసూల్

వికలాంగులు, వయోవద్ధులు, హిజ్రాలు, సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన వారికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా చేయూతను అందిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా విభిన్న విద్యావంతులు హిజ్రాల, వయోవద్ధుల, సంక్షేమ శాఖ అధికారి ఎస్.అబ్దుల్ రసూల్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వారిని గుర్తించి వారికి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందించేలా తమ శాఖ కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాన కల్పించి వాటి లబ్ధిని అర్హులకు యేకూరుస్తున్నట్లు చెప్పారు. ఆదివారం నాడు ప్రజాశక్తి ముఖాముకిలో ఆశాఖ ద్వారా జరుగుతున్న పలు విషయాలను ఆయన తెలియజేశారు.

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రశ్న: ఉమ్మడి జిల్లాలో ప్రోత్సాహాల గురించి వివరించండి.?

ఎడి : ప్రస్తుతం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల అభివద్ధి కోసం అనంతపురంలోని జిల్లా కార్యాలయం ఏర్పాటు చేశాం. అక్కడి నుంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో కార్యాలయాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నాం. ఇటీవల ఉమ్మడి జిల్లాల్లో వికలాంగుల కోసం మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశాం. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ట్యాబులను, ట్రైసైకిళ్లను పంపిణీ చేశాం.

ప్రశ్న: విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటి.?

ఎడి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన రెండు పథకాలను అమలు చేస్తోంది. డిగ్రీ, డిప్లొమా అంతకంటే ఎక్కువ తరగతులు చదువుతున్న విద్యార్థులకు 40 శాతం అంతకంటే ఎక్కువ అంగవైకల్యం కలిగి ఉండి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించని విద్యార్థులకు వీటిని మంజూరు చేస్తున్నాం. వీటిని పొందేందుకు అర్హులైన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి.

ప్రశ్న:విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారా.?

.ఎడి : ఏపీ ప్రభుత్వం 2002 నుంచి వికలాంగుల కోసం ప్రత్యేక రిక్రూట్మెంట్ ఏర్పాటు చేసింది. 2020 సంవత్సరంలో నాలుగు శాతం రిజర్వేషన్లు పెంచింది. 1:1:1:1 నిష్పత్తి ప్రకారం దష్టిలోపం, వినికిడి లోపం, వైకల్యం, ఆర్జిజన్, మేధావైకల్యం, నిర్దిష్ట అభ్యాసన వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం, ఉన్నవారికి ఈ సంవత్సరం నుంచి బ్యాక్లాగ్ పోస్టులు ఇవ్వనున్నాం. ఇదివరకు 37 పోస్టులను మంజూరు చేశాం. వీటిని నెలలోపు భర్తీ చేయనున్నాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నోటిఫికేషన్ జారీ చేస్తాం.

ప్రశ్న: అంధుల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఏమిటి.?

ఎడి :ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంధుల కోసం రెండు హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో 150 మంది అంధులకు పునరావవాసం కల్పించాం. వారిలో వందమంది బాలురు, 50 మంది బాలికలు ఉన్నారు. అంధుల కోసం గహం, హాస్టల్లో గృహవైద్యులకు ఉచితంగా వసతి, ఆహారం కాస్మోటిక్ ఛార్జీలు ఇస్తున్నాం. వయోవృద్ధులకూ కొన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ప్రశ్న:వికలాంగులకు ఎలాంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నారు..?

ఎడి : వికలాంగులు, వయోవృద్ధుల విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వారా చేయూతను ఇస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయాన్ని బట్టి జాతీయ ఉపకార వేతనాలు, ట్రై సైకిల్, చక్రాల కుర్చీలు, త్రీ వీలర్లు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్, ప్లేట్లు వంటి వివిధ సహాయ ఉపకరణాలను అందిస్తోంది. డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న వారికి ట్యాబ్లనూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్నాం.

రాజ్యాంగ ప్రవేశికతో సామూహిక ప్రతిజ్ఞ చేస్తున్న హైకోర్టు జడ్జి తదితరులు

పేదలకు రాజ్యాంగ హక్కులు దక్కాలి

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పేదలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు దక్కాలని, అప్పడే రాజ్యాంగం లక్ష్యం నెరవేరుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవిజయనగర న్యాయ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు పేదవారికి దక్కాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక జీవితాశయంతో ముందుకు సాగితే విజయం దరిచేరుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజాస్వామ్యవాదిగా పేదల న్యాయవాదిగా పేరొందిన సి.పద్మనాభ రెడ్డి చిత్రపటాన్ని, శ్రీ విజయనగర న్యాయకళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అల్మని లీగ్స్ అసోసియేషన్(అల)లోగోను హైకోర్టు న్యాయమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎ.రామిరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర చార్, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు ఎం.శ్రీలత, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ తోపుదుర్తి కవిత, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, సీనియర్ న్యాయవాది పి.గురుప్రసాద్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకుంటాం : విప్

పజాశక్తి-రాయదుర్గం

మత్స్యకారులకు జీవనోపాదులు కల్పించి ఆదుకుంటున్నామని విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం గుమ్మగట్ట మండలంలోని భైరవానితిప్ప జలాశయంలోకి 6.44 లక్షల చేప పిల్లలను విప్ వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా నీరు వస్తోందన్నారు. దీంతో మత్స్యకారుల జీవనోపాధి కోసం ప్రతిఏటా చేప పిల్లలను వదులుతున్నట్లు వివరించారు. మత్స్యకారుల జీవన ఉపాధి కల్పనకు సిఎం జగన్ సైతం చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. కాగా కణేకల్ పరిధిలో ఉన్న హెచ్ఎల్‌సి కెనాల్ కింద రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లడంతో అదనంగా మరో టీఎంసీ నీటిని విడుదల చేసి పంటలను కాపాడుతామని హామీ ఇచ్చారన్నారు. కణేకల్లు చెరువులో పూడికతీత పేరుతో టిడిపి నాయకులు గతంలో రూ.2కోట్లు విడుదల చేయించి దోచుకుని దోచుకున్నారని మండిపడ్డారు. అంతేగాకుండా టిడిపి నాయకుల మాదిరి తాము రైతుల నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్‌డిఒ లక్ష్మీనారాయణ, వైసిపి మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, సర్పంచులు కోట్ల ఉమేష్‌రెడ్డి, రాజేష్, ఎంపిటిసిలు మారెక్క, గోవిందప్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు నాయకులు ప్రతాపరెడ్డి, నాగిరెడ్డి, రామాంజనేయులు, మాజీ సర్పంచి చిత్ర శేఖరప్ప, రాజు, రాఘవేంద్రారెడ్డి, ఖాజాహుస్సేన్, పల్లకిరెడ్డి, నారాయణరెడ్డి, రామాంజనేయులు, బెస్త శ్రీరాములు, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

విజయవాడకు వెళ్తున్న సిఐటియు, రైతుసంఘాల నాయకులు

మహాధర్నాకు తరలిన సిఐటియు, రైతుసంఘాల నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దేశవ్యాప్తంగా రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాకు ఆయా సంఘాల నేతలు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సిఎం జగన్ తూచా తప్పకుండా వేగవంతంగా అమలు చేస్తున్నాడని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించి భారాలు మోపుతున్నారని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు లూటీ చేయించడమే పనిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతులు కరువు కోరల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు అలసత్వంగా వ్యవహరించడం దారుణంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమాభివృద్ధిని దెబ్బతీసేలా 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ 27, 28 తేదీల్లో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజా, నాయకులు ఆజాంబాషా, తిరుమలేష్, ఇర్ఫాన్, రైతు సంఘం జిల్లా నాయకులు మధు, బిహెచ్.రాయుడు, పోతులయ్య, నల్లప్ప, వెంకటకొండ, నారాయణరెడ్డి, చిదంబరమ్మ తదితరులు వెళ్లారు.

ప్రజలపై భారాలు మోపొద్దు

◆ కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి ◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కార్పొరేట్‌కు మేలు చేస్తూ ప్రజలు, రైతులపై భారాలను మోపే చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఓ.నల్లప్ప అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రాంభూపాల్ విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్(ఆర్‌డిఎస్ఎస్) అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉప సంహరించాలన్నారు. విద్యుత్ భారాలతో బాధపడుతున్న వినియోగదారులపై తాజాగా ప్రతిపాదించిన రూ.7200 కోట్లు ట్రూఆప్ భారాన్ని రద్దు చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టం పేరుతో క్రాస్ సబ్సిడీ విధానం ఎత్తివేసి, విద్యుత్ పంపిణీ పూర్తిగా ప్రయివేట్ చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి అమలు చేయిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ ప్రయోజనాల కోసం డైనమిక్ ప్రైసెస్ పేరుతో ఎక్కువ ధరకు విద్యుత్ కొనడం ద్వారా ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ పంప్ సెట్లకు మీటర్ల ఏర్పాటుతో అదనపు ప్రయోజనం చేకూరలేదన్నారు. వినియోగదారులకు భారంగా, కార్పొరేట్‌లకు లబ్ధి చేకూర్చే స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే విద్యుత్ భారాలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎపిఇఆర్‌సికి 2020-23 సంబంధించి రూ.7200 కోట్లను ట్రూఆప్ డిస్కమ్‌లు ప్రతిపాదించడం దారుణంగా ఉందన్నారు. ప్రజలపై నిత్యం విద్యుత్ భారాలను మోపేలా ఉన్న ట్రూఆఫ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి.?

జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సుమారు నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టలేదని వెంటనే రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి ఎకరాకూ రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించి తక్షణ సహాయం ప్రకటించేలా రాష్ట్రం ఒత్తిడి తీసుకురావాలన్నారు. వలసలను నివారించి, వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి జాతీయ ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలన్నారు. జిల్లాలో కరువుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్, బి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, డి.శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, రంగారెడ్డి, నాగమణి, అచ్యుత్, ముస్కిన్, వెంకటనారాయణ, సూర్యచంద్ర పాల్గొన్నారు.



వినాయక కూడలి వద్ద బళ్లారి రోడ్డు ట్రాఫిక్ పరిస్థితి

రాయదుర్గంలో ట్రాఫిక్ కష్టాలు

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు - బళ్లారి రహదారిని విస్తరిస్తేనే సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రం అవుతోంది. ప్రధాన రహదారుల్లో రాకపోకలు సాగించేలా నానావస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కారానికి రాయదుర్గం పట్టణంలోని వినాయక కూడలి నుంచి వాల్మీకి నగర్ వరకు బళ్లారి రహదారిని విస్తరించాలని వాహనదారులు, ప్రజలు, ప్రయాణికులు చాలా రోజుల నుంచి కోరుతున్నా దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించడం లేదు. వాహనాలు ఎక్కువ కావడంతో రహదారి ఇరుగ్గా మారింది. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీ పోస్టర్లు, వాణిజ్య దుకాణాల శిబిరాలు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. బళ్లారి వైపు రాకపోకలు సాగించే బస్సులను రోడ్డుపైనే నిలుపుతున్నారు. ఆర్టీసీ, ప్రయివేటు బస్సులు వినాయక కూడలిలోనే రివర్స్ చేసుకుంటున్నాయి. ఆటో స్టాండ్ వినాయక కూడలికి ఉత్తరంగా బళ్లారి రోడ్డుపై ఉంది. బళ్లారి వైపు నుంచి వచ్చిన బస్సులు బళ్లారి రోడ్డు వినాయక కూడలి వద్ద ఆపుతున్నారు. ఇతర రవాణా వాహనాలు, మోటార్ సైకిళ్ల ఈ రోడ్డుపైనే ఎక్కడబడితే అక్కడ ఆపుతున్నారు. వీటిన్నింటితో ఈ ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అనంతపురం జాతీయ రహదారి నుంచి బళ్లారి వైపు వెళ్లేందుకు ఇంతవరకు బైపాస్ రహదారి లేదు. దీనివల్ల భారీ రవాణా వాహనాలు పట్టణం మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. బళ్లారి, బెంగళూరు వైపు వెళ్లివచ్చే వాహనాలు వినాయక కూడలిలోనే రివర్స్ చేసుకోవడం వల్లనూ తరచూ అక్కడ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఈ వాహనాలు రాణి సత్రంలోకి వెళ్లి వస్తే కూడలిలో రివర్స్ చేసుకునే సమస్య తగ్గుతుంది. ఈ విషయం రవాణా, ట్రాఫిక్ పోలీస్ అధికారుల దష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయివేటు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వినాయక కూడలిలోనే బస్సులను రివర్స్ చేసుకుంటున్నారు. గతంలో ఒక ప్రయివేటు బస్సు ఇలా రివర్స్ తీసుకోబోయి వేగంగా వచ్చి కూడలిలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం దిమ్మెను నేల కూల్చింది. వినాయక కూడలి నుంచి బళ్లారి రోడ్డుకు ఇరువైపులా భారీ ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడాన్ని మున్సిపల్ అధికారులు నిషేధిస్తే ట్రాఫిక్‌కు అంతరాయం తగ్గుతుంది. బస్సులు వినాయక కూడలిలో రివర్స్ చేసుకునేందుకు ట్రాఫిక్ పోలీస్ రవాణా అధికారులు నిషేధం విధిస్తే కూడా సమస్య తగ్గుతుంది.

గతంలో అనంతపురం, బెంగళూరు రహదారుల వైపు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. బళ్లారి రోడ్డును కూడా విస్తరిస్తూ మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తే శాశ్వత ట్రాఫిక్ సమస్య తప్పుతుంది. అంతవరకు రోడ్డుకు ఇరువైపులా కనీసం 10 అడుగుల మేరకు గల ఆక్రమణలను తొలగిస్తే తాత్కాలికంగా ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయాన్ని తగ్గించవచ్చు. శాంతినగర్ వారపు సంత మైదానం ప్రతి గురువారం జరిగే ప్రాంతంలో కూరగాయలు, ఆకుకూరలు, ఇతర తోపుడు బండ్లు, ఇతర చిరు వ్యాపారులు రోడ్డు పైన వ్యాపారాలు చేయకుండా రోడ్డుకు ఇరువైపులా కనీసం ఐదు నుంచి పది అడుగుల దూరం దుకాణాలు ఏర్పాటు చేయకుండా చూస్తే అక్కడ ట్రాఫిక్ పరిస్థితిని చక్కదిద్దవచ్చు. స్థానిక శాసనసభ్యులు, రాయదుర్గం పురపాలక మండలి, మున్సిపల్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పోలీసు, రవాణా శాఖ అధికారులు ఈ విషయమై దష్టి సారించి ట్రాఫిక్ సమస్య చక్కదిదెందుకు అవసరమైన చర్యలు సంయుక్తంగా చేపట్టాల్సి ఉంది. బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే భారీ రవాణా వాహనాల రాకపోకలను పట్టణంలోకి రాకుండా కొంతవరకు ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చు.

ప్రజాశక్తి
www.prajasakti.com

టిడిపికి మాజీ వైస్‌ఛైర్మన్ రాజీనామా

తాడిపత్రిలో ఉంది 'జెసి' టిడిపినే..-ఆయన వైఖరి నచ్చకే పార్టీని వీడుతున్నా..: జిలాన్‌బాషా

రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న జిలాన్‌బాషా

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

తాడిపత్రి టిడిపి మరో గట్టి దెబ్బ తగిలింది. మాజీ వైస్‌ఛైర్మన్ బిఎండి జిలాన్‌బాషా ఆదివారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చింతల వెంకటరమణ స్వామి ఆలయ ఛైర్మన్ కందికాపుల మురళి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా టిడిపిలో కార్యకర్త స్థాయి నుంచి నాయకుడి హోదా వరకూ పని చేసి తాడిపత్రిలో ఉన్న జెసి టిడిపిలో ఇమడలేక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 'సేవ్ తాడిపత్రి' నినాదంతో జేసీ ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో రాక ముందు నుంచి తాము ఉన్నామన్నారు. ఒక పార్టీ ఇన్‌ఛార్జిగా ఎంతసేపూ కొడుకును గెలిపించుకోవాలనే తపన తప్ప పార్టీ కోసం పని చేయాలని ఆయనకు లేదన్నారు. అధినేత చంద్రబాబు జైల్లో ఉన్నా ఎక్కడా నిరసనగాని, దీక్షగాని చేసిన పాపాన పోలేదన్నారు. ఇక్కడ ఛైర్మన్‌గా ఉండి హైదరాబాదులో ఉంటున్నారన్నారు. కేవలం ఒక ఎలక్ట్రికల్ వాహనంలా బ్యాటరీ ఛార్జింగ్ కోసం హైదరాబాద్ వెళ్లి ఛార్జింగ్ చేసుకునేలా మారాడని ఆరోపించారు. అంతేగాకుండా ఏమాత్రం అర్హత లేనివారితో ప్రెస్‌మీట్లు ఏర్పాటు చేసి అధికారంలో ఉన్న నాయకులు, ప్రభుత్వాన్ని తిట్టించడమే రాజకీయం అనుకుంటున్నారన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డికి టిడిపిని లీజుకు తీసుకున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఒకప్పుడు తాడిపత్రికి రావాలంటే జెసి వీసా తీసుకుని తాడిపత్రిలో అడుగుపెట్టేలా ఉండేదన్నారు. కానీ పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయ్యాక అందరూ ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. తాడిపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డి గెలిచే అవకాశం లేదని, 2024లో కూడా 2019 మాదిరే రిపీట్ అవుతుందన్నారు. తాడిపత్రి చింతల వెంకటరమణస్వామి ఆలయ ఛైర్మన్ కందికాపుల మురళి మాట్లాడుతూ తాడిపత్రి అభివృద్ధికి జెసిపి అడుగడుగునా అడ్డు పడుతున్నాడన్నారు. ముఖ్యంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు కానీ, వంద పడకల ఆసుపత్రి నిర్మాణంలో కానీ, జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణంలో కానీ అడ్డుకోవడమే పనిగా పెట్టుకుని తాడిపత్రి ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఒకప్పుడు టిడిపిలో అన్నదమ్ముల్లా పనిచేసిన వారంతా జెసి చేసే రాచరిక పాలన భరించలేక వీడుతున్నారన్నారు. ఇప్పటికైనా మీరు మారి తాడిపత్రి నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచేలా ఆలోచన చేయాలని జెసికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డివి కుమార్, ఆయూబ్ పాల్గొన్నారు.



మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జగన్‌తోనే బడుగుల అభివృద్ధి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

సిఎం జగన్‌తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగుల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలచర్ల గ్రామంలో సరాసరి ప్రతి ఇంటికీ రూ.2 నుంచి రూ.2.5 లక్షల వరకూ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఈ గ్రామానికి సంబంధించి బోగినేపల్లి ఆయకట్టుకు హంద్రీనీవా నీళ్లు వచ్చాయన్నారు. దీంతో భూగర్భజలాలు పెరిగి పేరూరు ఆయకట్టు కింద బీడుగా ఉన్న 3700 ఎకరాల భూములు సస్యశ్యామలం అయ్యాయన్నారు. అనంతరం ఆత్మకూరు మండలం తోపుదుర్తిలో 137 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజులు రద్దుచేయాలి :ఎస్‌ఎఫ్‌ఐ

ఉరవకొండ : కరువు మండలాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజులను రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో ప్రజలు, రైతులు, విద్యార్థులు కరువుతో అల్లాడిపోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు స్కూల్, కాలేజ్ ఫీజులు, పరీక్షల ఫీజులు కట్టలేని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కరువు బత్యం కింద విద్యార్థులకు పదవ తరగతి నుంచి పీజీ వరకూ ప్రత్యేకమైన స్కాలర్‌ఫిప్‌లతోపాటు ఫీజులు, పరీక్ష ఫీజులను తక్షణమే రద్దు చేసి ఆదుకోవాలని కోరారు.

పలువురు టిడిపిలో చేరిక

టిడిపిలోకి చేరిన వారితో పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ : మండలంలోని చిన్న ముష్టూరుకు చెందిన పలువురు టిడిపి నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. చిన్నముష్టూరుకు చెందిన దాదాపు 12 కుటుంబాలు రాంనగర్‌లో టిడిపిలో చేరాయి. వీరికి శ్రీనివాసులు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో వడ్డే నరసింహులు, రాము, ధన, సుధాకర్, నవీన్, సత్యనారాయణ, చిన్న మల్లి, శ్రీనివాసులు, ఓబులరాజు, సుధా కర్, ఈడిగ గురుస్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీని యర్ నాయకులు నెట్టెం రాంబాబు, వడ్డే శివ, బోయ నాగరాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఆర్గానిక్ రైతుకు అవార్డు

గుత్తి : జాతీయస్థాయి ఉత్తమ ఆర్గానిక్ రైతుగా ఎంపికైన గుత్తికి చెందిన ఇసికల గోపాలగుప్తాకు ఆదివారం లీగల్ సర్వీసెస్ రైట్ ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని ఆంధ్ర భవనంలో జరిగిన కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ రైట్ ప్రొటెక్షన్ సంస్థ వ్యవస్థాపకులు రామదాసపు నాయుడు, విశ్రాంత న్యాయమూర్తి క్రిష్టప్ప, ప్రతినిధులు గోపాల్ గుప్తాను ఘనంగా సత్కరించారు. శాలువా పూలమాలలతో సన్మానం చేసి అవార్డును ఇచ్చారు. గోపాల్ గుప్తాకు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల స్నేహితులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందుకుంటున్న రైతు ఇసికల గోపాలగుప్త

ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని సన్మానిస్తున్న వెంకటంపల్లి పెద్దతండావాసులు

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికి సన్మానం

ఉరవకొండ : నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం వెంకటంపల్లి పెద్దతండాలోని భద్రంపల్లి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని ఆదివారం కొనకొండ్ల గ్రామంలోని స్వగృహంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాంపల్లి పెద్దతండాలో భద్రంపల్లి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ నుంచి సిజిఎఫ్ గ్రాంట్ కింద రూ.60 లక్షలు, టిటిడి, శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.10 లక్షలు మంజూరు చేయించడం సంతోషకరమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నఅహోబిలంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.1.25కోట్లు మంజూరు చేయించామన్నారు. దీంతోపాటు పలు ఆలయాల నిర్మాణాలను నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రంపల్లి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ బీకానాయక్, కమిటీ సభ్యులు తులసీదాస్‌నాయక్, లక్ష్మానాయక్, వాళ్యానాయక్, ముత్యాలనాయక్, హనుమంతునాయక్, నారాయణనాయక్, స్వామినాయక్, శ్రీనివాసులు, వైసిపి నాయకులు రమణయాదవ్, రమణారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, తిప్పారెడ్డి, కొనకొండ్ల రామచంద్ర, తిరుపాలు, తిప్పయ్య, లాలెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అశ్వర్థంలో కార్తీకమాస పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

పెద్దపప్పూరు : మండల కేంద్రం సమీపంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం అశ్వర్థ నారాయణస్వామి, భవానీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆదివారం కూచిపూడి నృత్యం ఏర్పాటు చేశారు. నేడు రాత్రికి పున్నమిని పురస్కరించుకుని భారీగా భక్తులు తరలిరానున్నారు. భక్తులందరికీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ సుబ్రమణ్యం, కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి..

కెజిబివిలోకి తల్లిదండ్రులకు అనుమతిలేదు..- హుకుం జారీ చేసిన ఎస్‌ఒ

ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి-శింగనమల

'ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. కెజిబివిలోకి మాత్రం అనుమతించేది లేదు..' అంటూ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్‌ఒ తల్లిదండ్రులకు హుకుం జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం సెలవు కావడంతో మండల కేంద్రంలోని కెజిబివిలో చదువుతున్న విద్యార్థులను చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు వచ్చారు. అయితే అక్కడున్న ఎస్‌ఒ మాత్రం తల్లిదండ్రులను లోనికి అనుమతించేది లేదని, వెనక్కి వెళ్లాలని హుకుం జారీ చేశారు. చేసేది లేక తల్లిదండ్రులు వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నెలకోసారి తమ పిల్లలను చూసేందుకు వస్తామన్నారు. నెలకు ఒకసారి కూడా తమ పిల్లలను చూడకుంటే ఎలా అని వాపోయారు. ఇలా అనుమతించకపోతే తమ పిల్లలు ఎలా ఉన్నారో తమకు ఎలా తెలుస్తుందన్నారు. అలాగే తమ పిల్లలకు భోజనం కూడా సరిగా పెట్టడం లేదని ఆందోళన విద్యార్థులు వాపోతున్నారన్నారు. ఈ సమయంలో కనీసం తాము నెలకొసారి తీసుకొచ్చిన అన్నం కూడా తినే సౌకర్యం కల్పించకపోతే ఎలా అని నిలదీశారు. అయినా ఎస్‌ఓ ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరం. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు పాఠశాల వద్దకు చేరుకుని వివరాలు ఆరాతీయగా ఎస్‌ఓ దురుసుగా ప్రవర్తించారు. అంతేగాకుండా 'ఫొటోలు తీసుకుంటారా.. వార్తలు రాస్తారా.. రాసుకోండి..' అంటూ గద్దించారు. తల్లిదండ్రులు ఆందోళన చేయడంతో ఎట్టకేలకూ సాయంత్రం పాఠశాలలోకి తల్లిదండ్రులను అనుమతించారు.

ప్రమాద బాధితుడికి ఆర్థికసాయం

తాడిపత్రి రూరల్ : ఒక ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న బాధితుడికి ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకుంది. కొద్ది రోజుల క్రితం రూరల్ పరిధిలోని అక్కన్నపల్లి గ్రామ సమీపంలో బిందెలకాలనీలో నివాసముంటున్న రాజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయాడు. రాజు వృత్తి రీత్యా పట్టణ వీధులలో గ్యాస్ రిపేర్లు చేస్తూ జీవనం సాగించేవాడు. ఈనేపథ్యంలో కాలు కోల్పోవడంతో కుటుంబ పోషణ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసు కున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ రూ.15,500 ఆర్థికసాయం అందించింది. ఈ కార్యక్రమంలో సేవాసంస్థ అధ్యక్షులు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి శంకర్, కన్వీనర్ చెన్నకేశవులు, శ్రీరంగయ్య, రామాంజనేయులు, గుర్రప్ప, కరుణాకర్, లాయర్ కుమారస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని చర్చి ఏరియాకు చెందిన లక్ష్మీనారాయణస్వామి హమాలీ యూనియన్ అధ్యక్షులు పెన్నప్ప (75) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. దీంతో హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు, నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ తరపున కుటుంబ సభ్యులకు రూ.10,100 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, హమాలీ యూనియన్ సభ్యులు నాగరాజు, తిప్పేస్వామి, రాముడు, ఆంజనేయులు, దేవేంద్రప్ప, ముని పాల్గొన్నారు.

కోత విధించేందుకే కొత్త నిబంధనలు

బెలుగుప్ప : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాల్లో కోతలు విధించేందుకు కొత్త నిబంధన తీసుకొచ్చారని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి మోహన్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం మండలం కేంద్రంలోని బిసి హాస్టల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి, విద్యార్థికి ఉమ్మడిగా బ్యాంకు ఖాతా ఉండాలన్న నిబంధన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిబంధన సాకుగా చూపి విద్యా దీవెన, వసతి దీవెనలను ఎగ్గొట్టాలని చూస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరిత దివ్యాంగుల సేవాసమితి నాయకులు రమేష్, రాజు, మణి, రామాంజనేయ, రమేష్, భాస్కర్‌రెడ్డి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి

సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి

ధర్నా కరపత్రాలు చూపుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-తాడిపత్రి

వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 27, 28వ తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాలో పాల్గొనేందుకు కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, వెలుగు, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, ఉపాధి హామీ తదితర పథకాల కింద పని చేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్లు, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు వన్నూరప్ప, నరసింహమూర్తి, ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చదరంగం పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని కెఎస్‌ఎన్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల వేదికగా ఆంధ్రా చెస్ అసోసియేషన్ సా రథ్యంలో ఆల్ అనం తపురం జిల్లా చెస్ అసోసియేషన్ సౌజ న్యంతో ఏ1 చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పాఠశాలల ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్-2023 విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆల్ అనంతపురం చెస్ అసోసియేషన్ ఛైర్మన్ బాలరాజు, అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి ఉదయ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ టోర్నమెంట్‌కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 185 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, హైకోర్టు అడ్వకేట్ దీపక్ దయానంద్, ఫోరెన్సిక్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, స్పాన్సర్ ఈపూరి రవికుమార్, ప్రశాంత్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజు, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఇంటర్నేషనల్ ఫణికుమార్, ఆర్బిటర్లు రామసుబ్బారెడ్డి, శివక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చదరంగం పోటీల విజేతలతో అతిథులు

శాంతిరథం సేవలు అందుబాటులోకి తెస్తాం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో త్వరలోనే శాంతిరథం సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని సంస్థ ఛైర్మన్ రఘునాథ్, జిల్లా అధ్యక్షులు శీలా జయరామప్ప అన్నారు. ఆదివారం పెన్షనర్ భవన్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. శాంతి రథం నిర్వహణకు డ్రైవర్ లభ్యమైన నేపథ్యంలో శాంతిరథం సేవలు త్వరితగతిన అనంత నగర ప్రజలకు అందించాలని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తిచేయాలని తీర్మానించినట్లు తెలిపారు. అలాగే ప్రతినెలా ఒక వద్ధాశ్రమం, అనాధ ఆశ్రమం నందు అన్న ప్రసాద సేవా, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించేలా తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో మనవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గంగిరెడ్డి, కో ఛైర్మన్ నరసింహ రెడ్డి, కన్వీనర్ ప్రకాష్ బాబు, డైరెక్టర్లు వరదరాజులు, యు. చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్ నాయుడు, డి.ప్రభాకర్, వి.రవీంద్ర కుమార్, ఎం.సావిత్రి దేవి, కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెయ్యి అందజేత

అనంతపురం : కార్తీక పౌర్ణమి రోజు తమిళనాడులోని అరుణాచలంలో వెలిగించే కార్తీక కృతిక దీపానికి అనంతపురం సాయిట్రస్టు ఆధ్వర్యంలో 208 కిలో నెయ్యిని అందజేశారు. అనంతరం మహేశ్వరసేవ, నారాయణసేవ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే 5వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందజేసినట్లు సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రవీణ్, అనిల్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, సతీమణి రోజ, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదానం

అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ తమ అమ్మ, నాన్న రాణీప్రమీల, మల్లికార్జున పెళ్లిరోజు సందర్భంగా అన్నదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శశికళ, నిర్విఘ్న, రమాదేవి, సుబ్రమణ్యం, ఓబుళపతి, కిష్టప్ప, వెంకటరమణ నాగమణి, నరేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

In the court of the Prl.DistrictJudge, Ananthapuramu
E.P.No:569/2022 in O.S.No:56/2016

Between:
P.Lakshmi Narayana Reddy ...Petitioner/D.Hr
And
E.Govinda Reddy S/o Chinna Kullayappa, R/at Narasanayanakunta Village, Anantapuramu Rural Mandal. ...Respondant/J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు తన డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 12/12/2023వ తేది ఉదయం 10:30 గంll లు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

Property Situated within A.Narayanapuramu Village Polam and Panchayat within SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.

Item No:1
Govt.Dry SyNo.1-1. Extent AC:7-10 H.S. 2.875
Item No:2
Govt.Dry Sy.No.1-2, Extent AC:5-70 H.S. 2.310
Item No:3
Govt.Dry Sy.No.57-1,Extent A.C:4-75 H.S. 1.924

Amina Value:	D.Hr Value:
Item No:1 Rs.1.45,00,000/-	Rs.22.00,000/-
Item No:2 Rs.1.10,00.000/-	Rs.21.00,000/-
Item No:3 Rs. 98,00.000/-	Rs.15,00,000/-

(By Order of the Court)
హెచ్.రామసుబ్రమణ్యం,
అడ్వకేటు అనంతపురం

In the court of the 1st Addl.Junior Civil Judge:Ananthapuramu
O.S.No:560/2023

Between:
N.Saraswathi ...Plaintiff
And
Kattulabadi Ramakka @ Kattubadi Kamakka ...Defendant

Notice to Defendant

To
Kattulabadi Ramakka @ Kattubadi Kamakka W/o Kattubadi Linganna, R/of Kamarupalli Village, Ananthapur Rural,

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 19/12/2023 వ తేది ఉదయం 10:30 గంllలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(By order of the court)
N.C.SREENIVASULU,
Advocate, Anantapuramu, Cell:8142422135

టైలర్లకు బాసటగా నిలుస్తాం

అనంతపురం : టైలర్లకు తెలుగుదేశం పార్టీ బాసటగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి భరోసా ఇచ్చారు. ఆదివారం స్థానిక టిడిపి అర్బన్ కార్యాలయంలో అనంతపురం టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం టైలర్ల పట్ల కనికరం చూపకుండా సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అధికారంలోకి రాగానే ప్రతి టైలర్‌కూ రూ.10వేలు అందిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టైలర్ షాపు ఉన్న యజమానికి మాత్రమే రూ.10వేలు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, టైలర్ యూనియన్ నగర అధ్యక్షులు ముత్యాలు, మంజుల నారాయణ, గోవిందు, రవికుమార్, షఫీ, వరలక్ష్మి, అక్కమ్మ, ఉమాదేవి, వన్నూరమ్మ, జయలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

4వ తరగతి ఉద్యోగుల సంక్షేమానికి కృషి

అనంతపురం : జిల్లాలోని 4వ తరగతి ఉద్యోగులు సమక్షేం కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ఎపి ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం స్థానిక ఎన్‌జీఓ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గౌస్, ఉపాధ్యక్షులుగా జయచంద్ర, సంయుక్త కార్యదర్శి బి.ఎస్.మహబుబ్‌బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గోపాలక్రిష్ణ, ఎన్‌జీఓ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, నగర అధ్యక్షులు జి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యవర్గ సభ్యులు నక్కన చందుర్తి, హరిణి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శిగా 'దేగల'

ప్రజాశక్తి-శింగనమల

పంచాయతీరాజ్ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శిగా మండలానికి చెందిన దేగల కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఈమేరకు పంచాయతీరాజ్ వ్యవస్థాపకులు వైవిబి రాజేంద్రప్రసాద్ తిరుపతిలోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో దేగల కృష్ణమూర్తికి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా దేగల మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో కార్యనిర్వాహక కార్యదర్శిగా అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సర్పంచులు, ఎంపీటీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ నాయకులు వేలూరు రంగయ్య, ఉమ్మడి అనంతపురం సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనుగుంట్ల భూషణం, నిట్టూరి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందుకుంటున్న దేగల కృష్ణమూర్తి

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్

ప్రజాశక్తి-గుత్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని హంపన్న ఘాట్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పతనం ప్రారంభమైందన్నారు. నాలుగున్నర ఏళ్లుగా జెటాక్స్, జెబ్రాండ్స్, వేధింపులతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. అణగారిన వర్గాలకు అధికారం, హక్కులు, నిధులు లేకుండా పోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఐదుగురిదే పెత్తనం జరుగుతుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్మన్లు, ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారన్నారు. అక్రమ సంపాదనంతా తాడేపల్లి ప్యాలెస్‌లోని జగన్ ఇంటికి వెళ్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడానికే అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శిగా రాజు, సహాయ కార్యదర్శిగా నజీర్, మండల సహాయ కార్యదర్శిగా నరసింహను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు సూర్యనారాయణరెడ్డి, షఫీ, పూలమాబు, డేనియల్, ఎఐఎస్‌ఎఫ్ నాయకుడునాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గాయపడిన శివశంకర్

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని చింతలపల్లి గ్రామ సమీపంలో బొలేరో వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... తాడిపత్రి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లిలో నివాసం ఉంటున్న శివశంకర్ పెద్దపప్పూరు నుంచి స్వగ్రామం వస్తుండగా తాడిపత్రి నుంచి పెద్దపప్పూరుకు వస్తున్న బొలేరో వాహనం ఢీకొంది. దీంతో శివశంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం

రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు

రాయదుర్గంలో ప్రతిజ్ఞ చేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి, అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగి ఉండటం మనమంతా గర్వించదగ్గ విషయమన్నారు. ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగంతోనే సాధ్యమైందన్నారు. ఈరోజున మనం ప్రశాంతంగా, సగర్వంగా తలెత్తుకు జీవిస్తున్నామంటే రాజ్యాంగం మనకు కల్పించిన వరం అన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నారు. సిఎం జగన్ సారథ్యంలో వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగంలోని అంశాలు అన్నా ఆచరణకు నోచుకుంటున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, ఇషాక్, అబూసాలెహా, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, ఈఈ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ నిర్వహించారు. అంతకుముందు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమా మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పెన్షనర్స్ భవన్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం.ఓబులేసు, సుగమంచి శ్రీనివాసులు, గడ్డం ముత్యాలప్ప, ఉరుముల రాముడు, మల్లేష్, నీలం సురేష్, శివలింగమూర్తి, హనుమంతరాయుడు, ఓబులరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : అనంతపురం రూరల్ మండలం రాజీవ్‌కాలనీ పంచాయతీ మహదేవనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ ధనలక్ష్మి, సూపర్‌వైజర్ జయశ్రీ కలిసి అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులతో కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సిడిపిఒ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో గొప్పదన్నారు. కావున ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజీవ్‌కాలనీ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు రేణుక, గంగాదేవి, రమణమ్మ, షాను, షాబీరా, షహింతాజ్, నాగవేణి, మాధవి, హేమ , సుజాత తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూసిగాని నాగేశ్వరావు, ఎంపిడిఒ దివాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి జీవన ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిటైర్డ్ కండక్టర్ కెఎల్‌ఎన్.ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు లక్ష్మీనారాయణ, గ్రంథాలయ అధికారిణి జీవన, విద్యార్థులు పాల్గన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ, విడపనకల్ మండల కేంద్రాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దళిత గిరిజన హక్కుల సాధన సమితి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాల్, ఎంబి చెన్నరాయుడు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీలో ప్రముఖ పాత్ర వహించి ఎన్నో కష్టనష్టాలను అనుభవిస్తూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిజిహెచ్‌ఎస్ నాయకులు సోమశేఖర్, టైలర్ సునీల్, పాల్తూరు ఆనందరాజు, కోనాపురం ఎర్రిస్వామి, బి.రమేష్, వీరప్ప, ఓబన్న, ప్రసాద్, గుర్రం రామాంజనేయులు, ధనుంజయ, షేక్సానిపల్లి రమేష్, కడవలకుంట సురేష్, ఉరవకొండ పెద్దన్న, మీనుగ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయమ్మ, వైసిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, నెమకల్ సర్పంచి పరమేశ్వర, శ్రీధర్‌ఘట్ట సర్పంచి యోగేశ్వర్‌రెడ్డి, ఉంతకల్లు సర్పంచి ముక్కన్న, సింగేపల్లి సర్పంచి కృష్ణ, వైస్ ఎంపిపి రమేష్, మాజీ సర్పంచి కోటేశ్వర్‌రెడ్డి, గుర్రాజ్ గౌడు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్,. రామకృష్ణ, అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విప్ కాపు రామచంద్రారెడ్డి, రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పోరాలు శిల్ప, తదితరులు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు వలిబాషా, శ్రీనివాస్‌యాదవ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, వ్యవసాయం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, వార్డు సభ్యులు శారద, గోవిందరాజులు, గోవింద, శ్రీనివాసరెడ్డి, దేవరాజ్, మంజునాథ, చన్న వీరస్వామి, షబ్బీర్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, నాయకులు శివ, రాజేంద్రారెడ్డి, నిజాం, రామాంజనేయులు, బషీర్, కృష్ణమూర్తి, పవన్, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ బస్టాండ్ దగ్గర మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకుడు టి ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పసల కమ్మిగిరి మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ నాయకులు కె.సూర్యనారాయణ, కదిరప్ప, జైభీమ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వీర్ నాగరాజు, ప్రకాష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, వాలంటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, జూనియర్ అసిస్టెంట్ రాజసింహ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, జాతీయ సేవా పథక విభాగాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, గోవర్ధన్, పాండురంగ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ విజయభాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకట్‌లక్ష్మి, వెలుగు ఏపీఎం శ్రీరాములు, వ్యవసాయ అధికారి సోమశేఖర్, వైస్ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచి సుబ్బమ్మ, షేక్షావలి, సిఎఫ్‌ఎల్ సిబ్బంది రమేష్, పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, రైతులు పాల్గొన్నారు.

అనంతపురం : భారత రాజ్యాంగం స్ఫూర్తిని అందిపుచ్చుకుంటూ యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిప్యూటీ తహశీల్దార్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖ, క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం మీటింగ్ హాల్‌లో యువతకు వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి, రైపర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగశుభ, ఆర్ట్స్ కళాశాల లెక్చరర్ విజయలక్ష్మి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి వై.పవన్, బి.పవన్‌కుమార్, రాఘవేంద్రయాదవ్, సభ్యులు తుకారాం, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి నందిత, శివ, కె.దోని, కిరణ్‌సాయి, సంతోష్‌నాయక్, గణేష్, రాజా, శీను, యువతీ, యువకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన రాజ్యాంగం అమలు కావాలంటే ప్రజాస్వామ్యం జీవించాలన్నారు. మానవ సంబంధాలు బలపడినప్పుడే ఉద్యమ సంబంధాలు బలపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టివి.రెడ్డి, జిల్లా నాయకులు రమణారెడ్డి, ఈశ్వరయ్య, యం.సుబ్బరాయుడు, కె.అల్తాఫ్, ఎం.సాంబశివుడు, సదాశివయ్య, రాయదుర్గం నాయకులు వేణుగోపాలరాయ్, నార్పల నాయకులు సుబ్బయ్య, నగర కమిటీ నాయకులు రాహుల్, రూరల్ మండలం నాయకులు ఫణిభూషణ్, ప్రేమ్‌కుమార్, రాంభూపాల్, చాంద్‌బాషా, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కెజిబివి విద్యార్థినిలతో మానహారం నిర్మించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలకుమారి, వైస్‌ఎంపిపి విజయ, ఎంఇఒ నరసింహారాజు, ఎపిఒ శ్రీదేవి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

అనంతపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న మేయర్ వసీం, ఉపమేయర్లు, తదితరులు

శింగనమలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపిడిఒ నిర్మలకుమారి, అధికారులు, విద్యార్థినులు

గోడ పత్రికలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తెహారిక్ ఫైజానే ఉమర్ షారుక్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదిన జూనియర్ కళశాలలో మైదానంలో నిర్వహిస్తున్న 14వ వార్షిక సున్ని ఇజ్ తెమా కార్యక్రమం గోడపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. రెండవ రోడ్డులోని మసీదే బహవుద్దీన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముతవల్లిలు ఇమాం సాబ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, నగర మేయర్ వసీంలు ముఖ్య అతిథగా హాజరై గోడపత్రాలు ఆవిష్కరించారు. వారితో పాటు కార్పొరేటర్లు సైఫుల్ల బేగ్, ఇషాక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి, ఐఎంఎం మహబూబ్ బాషా మాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఇజ్ తెమాలో ప్రసంగించడానికి భూసావల్ నుంచి సయ్యద్ అబ్దుల్ హబీబ్ సాహెబ్, కర్ణాటక నుంచి నాసిర్ రజాఖాన్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాద్రీ సాబ్, మస్జిద్ ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రటరి పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్ అహమ్మద్, హబీబ్, డాక్టర్ షఫీ, ఆరీఫ్, అబ్దుల్ సమీ, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు కొలమానం భారత రాజ్యాంగం

రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వామి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగం భారతీయుల ఐక్యత, స్ఫూర్తికి, కొలమానంగా నిలిచిందని ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎం.రంగస్వామి అన్నారు. ఆదివారం ఎస్కెయూలోని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఇంక్లూజివ్ హాల్‌లో సెమినార్ నిర్వహించారు. రాజనీతి శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ డి.చంద్రమౌళిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌కు రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వామి హాజరై మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వంను అందించి భారతీయుల ఐక్యత స్ఫూర్తికి కొలమానంగా భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విజ్ఞానాన్ని సమకూర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ విభాగపు అధిపతి డాక్టర్ సత్యనారాయణ, ఎక్స్‌క్లూజివ్ ఇంక్లూజివ్ ప్రాజెక్టు సిబ్బంది, శ్రీనివాసరావు, కష్ణారెడ్డి, కొండారెడ్డి, రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డ్, కె.వీరరాజు, కె.శివారెడ్డి, జి.రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది రామ్మోహన్, నిజాంవలి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.